నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

మంగళవారం 4 జూలై 2023
TUESDAY, JULY 4, 2023 | NAGARKURNOOL | పేజీలు : 12 PAGES

- విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాలు
- తొలిసారి సర్కారు స్కూళ్లల్లో పంపిణీ
- వనపర్తి జిల్లాకు 95 వేల నోట్‌పుస్తకాలు
- బడుల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

4




విద్యార్థులకు పంపిణీ చేసిన నోట్‌పుస్తకాలు

# పేద విద్యార్థులకు ఊరట

విద్యార్థుల ఉజ్వల భవితకు చదువే ఆధారం.. అందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసింది. ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఉచితంగా మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నది. ఈ విద్యా సంవత్సరం నుంచి రాగి జావ అందించేందుకు శ్రీకారం చుట్టగా.. తాజాగా నోట్ పుస్తకాలను సైతం పంపిణీ చేస్తున్నది. 6 నుంచి పదో తరగతి వరకు తొలిసారిగా అమలు చేస్తున్నది. 6 నుంచి 8 వరకు 7 చొప్పున, 9, 10 విద్యార్థులకు 14 చొప్పున అందజేస్తున్నది. వనపర్తి జిల్లాకుగానూ మొత్తం 95 నోట్ బుక్కులు వచ్చాయి. దీంతో పేద విద్యార్థులకు ఊరట లభించింది. నోట్ బుక్ కవర్ పేజీపై సీఎం కేసీఆర్ ఫొటోతో పాటు మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి అంటూ 'ఎడ్యుకేషన్ ఫర్ ఆల్', చివరి పేజీపై విద్యా శాఖ మంత్రి సబిత ఫొటోతోపాటు సర్కారు బడుల ప్రగతి దృశ్యాలతో 'ఫెసిలిటీస్ ఇన్ తెలంగాణ గవర్నమెంట్' అన్న క్యాప్షన్‌తో ముద్రించి ఉన్నాయి.

- పెబ్బేరు, జూలై 3

# పట్టా పరవశం

- గిరిజన రైతుల్లో పోడు సంబురం
- గేమ్యాతండాలో 83 కుటుంబాలకు 263.59 ఎకరాల హక్కు పత్రాలు
- ఆనందంతో మహిళల నృత్యాలు
- సీఎం కేసీఆర్‌కు కర్షకుల కృతజ్ఞతలు

5



# గురుభ్యోనమః

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

లోపలి పేజీల్లో..



నీటి విడుదలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు ఆల, చిట్టెం

## ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తాం

- ఉంద్యాల గ్రావిటీతో మూడు చెరువులను నింపుతాం
- అదనంగా 2వేల ఎకరాలు సాగులోకి..
- సాయిచంద్ మరణం తీరనిలోటు
- ఎమ్మెల్యేలు ఆల, చిట్టెం, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ

8

- వానకాలం సీజన్‌కు సరిపడా ఎరువులు
- సాగు అంచనాలకు అనుగుణంగా అందుబాటులో..
- రైతులకు ముందుగానే సిద్ధం చేసిన ప్రభుత్వం
- జడ్చర్ల రేక్ పాయింట్‌కు చేరిన 2,673.6 టన్నులు
- వారం వ్యవధిలో 5,782 టన్నులు రాక
- సీఎం కేసీఆర్ రైతుబాంధవుడంటున్న కర్షకులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

# ఎరువుల్.. ఫుల్

వానకాలం సీజన్‌కు సరిపడా ఎరువులు ఫుల్‌గా ఉన్నాయి. వ్యవసాయ అధికారుల సాగు అంచనాలకు అనుగుణంగా ప్రభుత్వం నిల్వలను సిద్ధం చేసింది. రైతుబంధు సాయం కర్షకుల ఖాతాల్లో జమవుతున్న తరుణంలో కర్షకులు కోటి ఆశలతో విత్తనాలు విత్తుతున్నారు. దీంతో అవసరం మేరకు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచారు. అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వచ్చిన ఎరువులతోపాటు మరింత స్టాక్ వస్తూనే ఉంటుందని అధికారులు సూచించారు. కాగా జడ్చర్ల రేక్ పాయింట్‌కు సోమవారం గ్రోమోర్ కంపెనీకి చెందిన ఎరువుల వ్యాగన్ వచ్చింది. ఇందులో మొత్తం 2,673.6 మెట్రిక్ టన్నులు వచ్చాయి. వారం రోజుల కిందట కూడా 2,369 మెట్రిక్ టన్నులు, ఆదివారం 740 మెట్రిక్ టన్నులు వచ్చింది. వచ్చిన స్టాక్‌ను వివిధ ప్రాంతాల డీలర్లకు సరఫరా చేశారు. ఎరువులకు ఢోకా లేకపోవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- జడ్చర్ల, జూలై 3




జడ్చర్ల రైల్వే రేక్ పాయింట్‌కు వచ్చిన వ్యాగన్ నుంచి ఎరువులను లారీలోకి లోడ్ చేస్తున్న కూలీలు